BHARATH SAMACHAR DIGITAL

6, జూన్ 2024, గురువారం భారత్ సమాచార్

వైసీపీ నేతకు అరెస్ట్ తప్పదా..?



భారత్ సమాచార్.నెట్, అమరావతి: వైసీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. కోర్టు ఆదేశాలతో ఇవాళ పిన్నెల్లిని పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్‌కు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఇవాళ ఏక్షణంలోనైనా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై అనేక కేసులున్నాయి. మొన్న జరిగిన ఎన్నికల్లో పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంల ధ్వంసం కేసుతోపాటు మూడు హత్యాయత్నం కేసులు ఆయనపై నమోదయ్యాయి. పిన్నెల్లి నరసరావుపేటలోని మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్ నివాసంలో ఉండటంతో ఆ ఇంటి బయట పెద్దసంఖ్యలో పోలీసులు మోహరించారు. మరికొంత మంది పోలీసులు మఫ్టీలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఇక పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరోసారి తప్పించుకోకుండా గట్టి చర్యలు చేపట్టారు. ఇంటి నుంచి బయటకు కదలనివ్వకుండా నిఘా పెట్టారు.

పిన్నెల్లి ఏ క్షణమైనా అరెస్ట్:

మరోవైపు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. గురువారం వరకూ అయన్ని అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. అయితే సుప్రీంకోర్టు మాత్రం పిన్నెల్లిని కౌంటింగ్ కేంద్రానికి వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేసింది. దాంతో ఆయన నివాసం ఉన్న ప్రాంతంలో పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. అంతేకాదు పల్నాడు ప్రాంతమంతా హై అలర్ట్‌ను ప్రకటించారు. వ్యాపార దుకాణాలను మూసివేయించారు. దీంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఇవాళ ఏక్షణమైనా అరెస్టు చేయవచ్చని పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇక ప్రస్తుతం ఏపీలో కూటమి అధికారంలోకి రావడం కూడా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి ఇబ్బందికరంగా మారింది. అరెస్టు తప్ప.. వేరే ఆప్షన్ కూడా లేని పరిస్థితి నెలకుంది. ఈ క్రమంలో పిన్నెల్లి ఫ్యూచర్ ఏంటనేదానిపై ఉత్కంఠ నెలకొంది.

మరిన్ని కథనాలు:

> ‘వైసీపీ అంటే గూండాల పార్టీ’

© 2024 Bharath Samachar